
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


శనివారం 10 ఫిబ్రవరి 2024


## భవిష్యత్ తరాలకు... స్వచ్ఛ గాలిని అందిదాం

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి






వివరాలు 2లో


# రోడ్డు ప్రమాదాలకు కారణం అతి వేగమే..!



సిపి అనురాధ

- ప్రజలు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపించాలి.
- రోడ్డు ప్రమాదాలకు కారణం అతి వేగం.
- మద్యం సేవించి వాహనాలను నడుపరాదు.
- మైనర్ వారు వాహనాలను నడిపించరాదు.
- మానవ జీవితం చాలా విలువైనది.
- మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.
- చాలన్ పెండింగ్ ఉన్న వారు ఈ నెల 15 లోపు చెల్లించుకోవాలి.

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : 35 వ జాతీయ భద్రత మాసోత్సవాలు 15 జనవరి 24 నుండి ఈ నెల 14 వరకు నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి 66 గ్రామాల రోడ్డు సేఫ్టీ కమిటీ మెంబర్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రోడ్డు భద్రత వాలంటీర్లు ఎన్సిసి విద్యార్థులు, హెచ్ కె ఆర్ సిబ్బందికి శుక్రవారం రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణం అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిద్రలేమితనముతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ



డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బందితో కలిసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను గోల్డెన్ అవర్ ఒక గంటలోపు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడాటం ముఖ్యమని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి జాతీయ భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సిద్దిపేట జిల్లాలో మూడు నేషనల్ హైవేలు రాజీవ్ రహదారి ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయి, ప్రమాదాల నివారణ గురించి రోడ్డుపై ఉన్న గ్రామ 66 గ్రామాలలో రోడ్డు సేఫ్టీ కమిటీ 462 మంది మెంబర్లను నియమించడం జరిగింది


వివరాలు 2లో


## సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సర్పంచ్ లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి






వివరాలు 5లో


## సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ పై నెగ్గిన అవిశ్వాసం

- హాజరైన ఆర్డిఓ శ్రీ సిహెచ్ రవీందర్ రెడ్డి గారు
- పాల్గొన్న 22 మంది కౌన్సిల్ సభ్యులు






వివరాలు 6లో


## ముక్క పత్త.. ఆయన నైజం..!

ఈరోజు పోలీసులకు పేకాడుతూ పట్టుబడ్డ ఆ నేత..!




వివరాలు 2లో

# భవిష్యత్ తరాలకు... స్వచ్ఛ గాలిని అందిదాం

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; భవిష్యత్ తరాలకు స్వచ్ఛ వాతావరణం కల్పించాలని, అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రక్షించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పిలుపునిచ్చారు.ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టర్ కంది గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. ప్రకృతి వనాన్ని మొత్తం కలియతిరి చెట్లు, మొక్కల సంరక్షణ, నీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, పడిపోయిన మొక్కలను సరిచేసారా, ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను పెట్టారా అన్న విషయాలను పరిశీలించారు.అనంతరం పల్లె ప్రకృతి వనంలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.పిమ్మట కలెక్టర్ మొక్కలు నాటి నీళ్ళు పోసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం మొక్కలు నాటి రక్షిస్తే, మొక్కలు మనల్ని రక్షిస్తాయని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాపాడాలని కోరారు. భావితరాలకు స్వచ్ఛ వాయువులు అందించి,ఆరోగ్య సమాజానికి పునాది వేయాలన్నారు.కార్యక్రమంలో కంది ప్రత్యేక అధికారి డి డబ్ల్యు ఓ సంధ్యారాణి, డి ఎల్ పి ఓ సతీష్ రెడ్డి, తహసిల్దార్ , ఎంపీడీవో, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ కంది జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను పరిశీలించడంతోపాటు, ఉపాధ్యాయుల హాజరిజిస్టర్ ను పరిశీలించారు.పాఠశాలలో గల మొత్తం విద్యార్థుల సంఖ్య, పనిచేస్తున్న ఉపాధ్యాయులు, వసతుల గురించి ప్రధానోపాధ్యాయు రాలిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 178 మంది ఉన్నారని, 9 మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారని హెచ్ఎం కలెక్టర్కు తెలిపారు.ప్రభుత్వం విద్య కు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని,విద్యార్థులకు పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తుందని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఆదిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని హెచ్ఎం కు సూచించారు.పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు, ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ బోరు నుండి పాఠశాలకు నీటిని ఇస్తున్నప్పటికీ, మరుగుదొడ్లలో నీటి సరఫరా పూర్తిస్థాయిలో లేదని, పాఠశాలకు ప్రత్యేకంగా ఒక బోరు వేయించాలని హెచ్ఎం కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో డి డ బ్ల్యు ఓ , డి ఎల్ పి ఓ, తహసిల్దార్, ఎంపీడీవో, పాఠశాల హెచ్ఎం, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలకు కారణం అతి వేగమే..!

## సిపి అనురాధ



మొదటిపేజీ తరువాయి...

ఇంట్లో ఏ ఒక్కరిని కోల్పోయిన చాలా బాధగా ఉంటుంది, సేఫ్ గా డ్రైవింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్టు తప్పకుండా ధరించి, మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదం ఎప్పుడూ ఎక్కడా ఎలా జరుగుతుందో ఎవ్వరికి తెలియదు, అందు గురించి వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలనీ,ప్రతి వ్యక్తి తన అవసరాల గురించి తప్పకుండా రోడ్డుపైకి వస్తారనీ అన్నారు. రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, హెచ్ కె ఆర్, ఆర్ అండ్ బి అధికారులు సిబ్బంది పోలీస్ అధికారులు సిబ్బంది, గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ గురించి, అవగాహన కల్పించాలని సూచించారు. మోటార్ సైకిల్ పై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలన్నారు, మైనర్ వారు డ్రైవింగ్ ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని తెలిపారు, డ్రైవింగ్ చేస్తే తప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు, పోలీసులు వాహనాలు తనిఖీ ప్రజల ప్రాణాలు కాపాడడం గురించి తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. మానవ తప్పిదం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ చెప్పారు.

అతివేగంగా వాహనాలు నడిపి ఏది కోరి ప్రమాదాలు తెచ్చుకోవద్దనీ సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి నిబంధనల ప్రకారం వెళ్లే వాహనానికి 10 నుండి 15 నిమిషాలు తేడా మాత్రమే ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనదారుడు అన్యాయంగా ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ వాహనాలు నడపవద్దని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని ఈ మధ్యకాలంలో కొంతమంది సెల్ ఫోన్ చూస్తూ కూడా డ్రైవింగ్ చేస్తున్నారు ఇది అతి ప్రమాదకరమని తెలిపారు. ఎక్కడైనా ఏ ప్రదేశంలో అయినా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను గోల్డెన్ అవర్ అంటే ఒక గంటలోపు ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారు పోలీస్ స్టేషన్లో సాక్షిగా ఎలాంటి స్టేట్మెంట్ ఇవ్వవలసిన అవసరం లేదని మరియు వారు కోర్టుకు రావలసిన అవసరం కూడా లేదన్నారు. ప్రాణాలు కాపాడడం చాలా ముఖ్యమన్నారు. మానవ జీవితం చాలా విలువైందని తెలిపారు. కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమేనని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని నడిపే వాహనం తప్పు ఏమీ ఉండడం లేదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కాషన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవడం చాలా ముఖ్యమన్నారు. అందరూ సమిష్టిగా కృషిచేసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు ఈనెల 15 లోపు ప్రభుత్వం విధించిన రిబేట్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో పెండింగ్ ఉన్న చాలాన్లు 60% శాతం కట్టడం జరిగింది ఇంకా 40 శాతం పెండింగ్ ఉంది. ఈనెల 15వ తర్వాత సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులను గుర్తించి చాలా డబ్బులు మొత్తం కట్టించడం జరుగుతుందన్నారు. 108 మెడికల్ సిబ్బంది ఎవరైనా రోడ్డు ప్రమాదంలో ఇతర కారణాల ద్వారా అపస్మారక స్థితిలోకి వెళ్లిన వారిని ఎలా బతికించాలి అనే విషయంలో సిపి ఆర్ ద్వారా డెమో నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు. సిపిఆర్ చేసిన తర్వాత అట్టి వ్యక్తి స్పృహలోకి వస్తే మళ్లీ అధికారం సిపిఆర్ చేయవద్దని స్పృహలోకి వచ్చిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి ప్రసన్నకుమార్, సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి, సిసిఆర్బి ఏసిపి చంద్రశేఖర్, డిటిఓ లక్ష్మణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది, రోడ్డు సేఫ్టీ కమిటీ మెంబర్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు, హెచ్ కె ఆర్ సిబ్బంది, ఆర్ అండ్ బి అధికారులు సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1152 మంది భక్తులతో అరుణాచల గిరి ప్రదక్షిణ

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో సంగారెడ్డికి చెందిన 1152 మంది భక్తులు గురువారం రాత్రి అరుణాచల గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఓం నమశ్శివాయ నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. లోక కళ్యాణార్థం అరుణాచల గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిద్ధాంతి తెలిపారు.



# సంగారెడ్డిలో జిల్లా స్థాయి సైన్స్ పోటీలు

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో జిల్లా స్థాయి సైన్స్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. మండల స్థాయిలో నాలుగు విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన్నారు. డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 12 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు



# భక్తులతో పోటెత్తిన సింగరాయ కొండ

- వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జాతర
- జాతరలో వంకాయ కూర, చింతపండు చారు ప్రత్యేకం
- భక్తులతో కీటకిటలాడిన అడవి ప్రాంతం
- లక్ష్మీనారసింహ స్వామి గోవింద అంటూ మర్మోగిన గుట్టలు



కోహెడ సూర్య మేజర్ న్యూస్:మండలంలోని కూరెల్లా, తంగళ్లపల్లి శివారులో జరిగిన ప్రతాపరుద్ర సింగరాయ లక్ష్మీనరసింహ జాతర భక్తులతో శుక్రవారం పోటెత్తింది. ఈ జాతర ప్రతి యేటా పుష్య బాహుళ అమవాస్య రోజు సూర్యోదయం నుండి సూర్యోఆస్తమయం వరకు జరుగుతుంది.ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్టల. నుంచి పేద్ద సంఖ్యలో తరలివచ్చారు. లక్షకు పైగ మందితో సింగరాయ జాతరు కిటకిటలాడింది. ఈ ప్రాంతంలో కొండ చరియలు చెట్ల వేళ్ళ అంచులను తాకుకుంటు జలుపరే ఈ నది ఉంటుంది. ఈ నదిలో స్నానం చేస్తే పుణ్యాలు హరిచరడంతో పాటు చర్మవ్యాదులు నశిస్తాయని భక్తుల నమ్మకం. దీంతో ఈ నదిలో స్నానలు చేసి గుట్ట సాధికాలో ఉన్నా స్వామి వారిని దర్శించుకున్నారు. మమ్మేలు స్వామి లక్ష్మిన రసింహ స్వామి గోవింద అంటు స్వామి నమస్మరణంతో ఆ ప్రాంతం అంతా మరుమ్రోగింది. తంగళ్లపల్లి, కూర్లెల్ల గ్రామాల మధ్య జాతర హద్దుల వివాదం ఉండటంతో రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో జాతర నిర్వహించారు. కాగ జాతరలో ప్రత్యేకంగా పచ్చాని చెట్ల కింద స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు సహపంతి భోజనాలు చేశారు. రాత్రి 7 అయిందంటే దేవుడికి తలనొప్పి వస్తుందని భవించి భక్తులు తిరుగు ప్రయణామయ్యారు ముందుగ ఉదయం ఐదు గంటలకే అర్చకులతో ఆదిశేఖ పూణాలతో జాతర ప్రారంభమైంది. కాగ అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు.. చెలిమే నీటితో కూరగాయల వంటా వంక వంకాయ,చారు ప్రత్యేకం.

# కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు




పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : మాఘ అమావాస్య పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరుగాంచిన కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో శుక్రవారం నాడు వేకువ జాము నుంచే స్వామివారికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, అకుల పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. కిష్టప్ప గారి సంగమేశ్వర్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. పేట ఎస్సై శంకర్ ఏఎస్ఐ సునీత ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పద్మ బాపిరాజు సీతారామారావు సతీష్ గౌడ్ గాండ్ల సంగమేశ్వర్ కొత్తపేట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు..

# కుంటలను సైతం వదలని రియాల్టర్లు

: న్యాయం చేయాలని తాసిల్దార్ కు వినతి



కొండపాక మేజర్ న్యూస్ : రియల్ ఎస్టేట్ వ్యాపారులు కంటికి కనిపించిన ఏ స్థలాలను వదలకుండా కబ్జాలు చేస్తున్నారని, కుంటస్థలాలను, నక్ష బాటలను సైతం వదలకుండా రియాల్టర్లు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని దుద్దెడ గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో టోల్ గేట్ వద్ద ఉన్న చాకలికుంటను, నక్ష బాటను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి గోడను నిర్మిస్తున్నారని, తాతల కాలం నుంచీ అక్కడ వ్యవసాయ భూములు ఉన్నాయని, అప్పటి నుండి వ్యవసాయ పొలాలకు కుంట, నక్ష బాట దారి ఉండేదని.. ఇటీవల కాలంలో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ కుంటను ఆక్రమించుకొని కబ్జాను చేసి నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. సుమారు ఏళ్లుగా నడుస్తున్న నక్ష బాటను, కుంట స్థలాలను రియల్ వ్యాపారులు ఆక్రమిస్తే తమ వ్యవసాయ పొలాలకు ట్రాక్టర్లు హార్వెస్టర్లు ఎలా వెళ్తాయని అని ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై కొండపాక మండల తహసిల్దార్ చల్లా శ్రీనివాస్ కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చి కబ్జా చేసి గోడ నిర్మిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నక్షబాటను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

## – రైతుల భూముల పై అక్రమార్కుల కన్ను

సాదా కాగితం, నోటి మాట ద్వారా 60 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి సాగు చేస్తున్న భూములను కొంతమంది వ్యక్తులు తిరిగి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని దుద్దెడ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుద్దెడ గ్రామంలోని సర్వే నంబర్ 456,457,458,463 తో పాటు మరి కొన్ని సర్వే నంబర్లను నర్ర లలితా బాయ్ అలియాస్ గుర్రాల లలితా బాయ్ వద్ద నుండి 50 సంవత్సరాల క్రితం డబ్బులు చెల్లించి సాదా కాగితం, నోటి మాట ద్వారా కొనుగోలు చేసినట్లు రైతులు తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు ఆ భూములను అలాగే సాగు చేసుకుంటున్నామని, ఆ భూములకు సంబంధించిన కొన్ని వివరాలు ధరణిలో నమోదు కాలేదని, ఇప్పటికీ ధరణి లో లలితా బాయ్ పేరు పైనే రికార్డు రావడంతో ఇదే అదనుగా భావించిన వారి వారసులైన అమరేందర్ రెడ్డి ఆ భూములపై కన్నేసి వాటిని లాక్కునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ప్రైవేటు సర్వేయర్లతో సర్వే చేస్తూ మార్కింగ్ ఇస్తున్నారని, అడ్డుకున్న రైతులపై దాడి చేసి తిడుతున్నారని వారు వాపోయారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న తమకు న్యాయం చేసి తమ భూములను అక్రమార్కుల పాలు కాకుండా చూడగలరని కోరుతున్నారు. ఇదే విషయమై కొండపాక మండలం ఎమ్మార్వో తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు మంజూరు

## –ఝరాసంగంకు రూ.1.60 కోట్లు



ఝరాసంగం,మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.ఝరాసంగం మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడానికి రూ.1.60 కోట్లు మంజూరు చేయడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల సీసీ రోడ్లకు మంజూరు జరిగిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి. బర్దీపూర్, బిడకన్నె గ్రామాలలో రెండేసి పనులకు రూ.4 లక్షల చొప్పున,పూర్య నాయక్ తండాకు రూ.4 లక్షలు, చిలేమామిడిలో రెండు పనులకు రూ 9 లక్షలు, వనంపల్లి, దేవరంపల్లి, ఏడాకులపల్లి గ్రామాలకు నాలుగు లక్షల చొప్పున, ఈదులపల్లి లో రెండు పనులకు 4 లక్షల చొప్పున, గంగాపూర్ లో రెండు పనులకు తొమ్మిది లక్షలు, గుంత మర్పల్లి, జీర్లపల్లి గ్రామాలకు నాలుగు లక్షల చొప్పున, జూనేగావ్ కు ఐదు లక్షలు, కక్కరవాడకు నాలుగు లక్షలు, కంబాలపల్లికి మూడు లక్షలు, కప్పాడు, కొల్లూరు, కృష్ణాపూర్ రెండు పనులకు నాలుగు లక్షల చొప్పున మంజూరు చేశారు. అలాగే కుప్పానగర్ కు మూడు లక్షలు, మాచ్నూర్ కు రెండు పనులకు నాలుగు లక్షల చొప్పున, మేదపల్లి, పొట్టిపల్లిలో రెండు పనులకు,పాలవరం, సిద్ధాపూర్,తుమన్ పల్లిలో రెండు పనులకు నాలుగు లక్షల చొప్పున నిధులు మంజూరు జరిగాయి. అదేవిధంగా ఎల్గోయికి మూడు లక్షలు, అనంతసాగర్,ఝరాసంగం,చిలికేపల్లిలో రెండేసి పనులకు రూ.4 లక్షల చొప్పున నిధులు మంజూరు జరిగాయి. పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

: కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం వైద్య శాఖ అధికారులు , పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 15 వ, అర్థిక కమిషన్ ద్వారా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపనులు ,పెండింగ్ లో ఉన్న భవనల నిర్మాణాలు ,ఇతర పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సర్దన, చెగుంట,మనోహరబాద్,తూప్రాన్, పాపన్నపేట ,శనీకరంపెట్, వివిధ మండలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం లో సిసి రోడ్లు , డ్రైనేజీలు చేపట్టాలన్నాని జిల్లాకలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఏం -హెచ్ ఓ చందు నాయక్, ఈ ఈ పంచాయితీ రాజ్ నర్సింహులు, డిప్యూటీ డి ఏం -హెచ్ ఓ విజయనిర్మల, వివిధ మండలాల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేతకి సంగమేశ్వర ఆలయంలో మాఘ అమావాస్య సందడి



ఝరాసంగం,మేజర్ న్యూస్:దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మాఘ అమావాస్య సందడి నెలకొంది. ఈ అమావాస్య రోజున అమృత కుండంలో పుణ్యస్నానాలు చేసి కేతకిని దర్శించుకోవడం భక్తులు ఆనవాహిక భావిస్తూ భారీగా తరలివస్తుంటారు. ఈసారి కూడా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఉదయమే అమృతగుండంలో పుణ్య స్థానాలు చేసి స్వామి దర్శనం కోసం బారులు తీరారు. గంటల తరబడి క్యూలో నిల్చాని అనంతరం స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి దైవ దర్శనం చేసుకున్నారు.



# సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సర్పంచ్ లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలంలో ఏర్పాటు చేసిన సర్పంచ్ ల వీడుకోలు సమావేశంలో పాల్గొని వారిని శాలువాతో సన్మానించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను



ఎమ్మెల్యేగా మీరు సర్పంచ్ లుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి మన నియోజకవర్గాన్ని మన గ్రామ పంచాయతీలను ఎన్నో రకాలుగా అభివృద్ధిని చేసుకున్నామని తెలియజేశారు ఈరోజు మన పదవులు నుంచి దిగిపోయిన ఎల్లప్పుడు మనం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీర్చాలని తెలియజేశారు నా పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉండి మీ కష్టసుఖాలు పాలుపంచుకుంటానని తెలిపారు ఏ సమయంలో అయినా మీకు అందుబాటులో ఉంటానని మీరు ఎలాంటి అధైర్య పడవద్దు అని నాయకులకు ధైర్యాన్ని ఇచ్చారు ఇప్పుడు నుండి మనం ప్రతిపక్షంలో ఉండి ప్రజల గురించి కొట్లాడుదామని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రామ్ సింగ్ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు నారాయణరావు బిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు సంతోష్ కుమార్ వివిధ గ్రామాల సర్పంచులు కృష్ణారెడ్డి బాలయ్య నవాబ్ పటేల్ గణపతి శ్రవణ్ కుమార్ భూపాల్ పోచయ్య బాబ్యా నాయక్ గోవిద్ రాములు నాయక్ గోపాల్ రెడ్డి రవీందర్ రెడ్డి యాకూబ్ సాయిగొండ మున్నా నాయక్ రమేష్ బాపు సెట్ దేవయ్య ఎంపీటీసీ సంగప్ప నాయకులు జనార్ధన్ రెడ్డి నరసింహా గౌడ్ పండరి ప్రశాంత్ సాగర్ నాందేవ్ అజయ్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమనీగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న టాస్ఫోర్స్ పోలీసులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాటా ఏసీ ఖీఖి36ఖీ-8976 గల వాహనంలో నిందితుడు ఆకుల మహిపాల్, గ్రామం మర్రిముచ్చాల, మండలం కొమురవెల్లి, అతను చుట్టుపక్క గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం 40 క్వింటాళ్ళు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్ మిల్ కు అమ్మడానికి తరలిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి వాహనములో ఉన్న 40 క్వింటాళ్ళు పిడిఎస్ రైస్ ను పట్టుకొని వాహనంతో యుక్తంగా సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667447, 8712667446, డయల్ 100 మాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్లాస్టిక్ బాటిల్స్ లేదా క్యాన్లలో పెట్రోల్ పోయుటకు అనుమతి లేదు

**ప్రతి పెట్రోల్ బంక్ నందు హై రెజల్యూషన్ కలిగిన సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.**
**పెట్రోల్ బంక్ యజమానులకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. పలు సూచనలు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ కొనుక్కొని కొంతమంది నేరస్తులు పలురకాల నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో గల పెట్రోల్ బంక్ యజమానులకు తెలియజేయునది ఏమనగా పెట్రోలియం యాక్ట్ 2002 ప్రకారం పెట్రోల్ ను ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పోయడానికి అనుమతి లేదు, వాహనాల ట్యాంక్ నందు మాత్రమే పోయాలి. ఎవరైనా పై చట్టాన్ని ఉల్లంగించి, బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ పోసినట్లైతే అట్టి పెట్రోల్ బంక్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పెట్రోల్ బంక్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రతి పెట్రోల్ బంక్ నందు హై రెజల్యూషన్, నైట్ విజన్ కలిగిన సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఆ కెమెరాల యొక్క స్టోరేజ్ 90 రోజుల వరకు ఉండేవిధంగా హార్డ్ డిస్క్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా బాటిల్స్ నందు పెట్రోల్ పోయాలని బలవంతం చేసినట్లైతే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వలని అన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీటీసీ జన్మదిన వేడుకలు



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వెంకటాపురం తండాకు చెందిన గ్రామ మాజీ ఎంపిటిసి కర్ర రామ్ చందర్ చౌహన్ జన్మదిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే పట్లోళ్ళ.సంజీవరెడ్డి నివాసంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయించి శాలువా తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అర్జున్ సాయిలు జ్ఞానేశ్వర్ సంఘన్న వెంకట్ నాయక్ పవన్ శీను గిరిధర్ జోహెస్ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 9'వ తేదీ నుంచి 12'వ తేదీ వరకు స్వామివారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. 9'వ తేదీ మైలపోలు కార్యక్రమం,10'న గంగపటం, 11'న మల్లికార్జున స్వామి కళ్యాణం,అన్నదానం,12'న నాగవెల్లి కార్యక్రమాలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు.ఆలయ పోషకులు ఉసికేబావి నారాయణ రెడ్డి ,వి.చంద్రారెడ్డి ,వి.యాదిరెడ్డి , వి.వేణుపాల్ రెడ్డి'ల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే స్వామి వారి జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## : నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.. శుక్రవారం పెద్ద శంకర్పేట మండల పరిధిలోని కొత్తపేట శివారులో ఏర్పాటుచేసిన మండల స్థాయి తాజా మాజీ సర్పంచ్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి రోజున హామీలు నెరవేరుస్తామని చెప్పి ప్రజలను మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మరిచి ప్రజలను మోసగిస్తుందని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ జెడ్పిటిసి విజయరామరాజు.. మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్ దత్తు.. ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థికి తృతీయ స్థానం



జిన్నారం మేజర్ న్యూస్:జిల్లా స్థాయి సైన్స్ పోటీలలో బొల్లారం పురపాలకల సంఘం ఆదర్శ పాఠశాలకు చెందిన10వ తరగతి విద్యార్థి ప్రణీత్ తృతీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి తృతీయ స్థానం సాధించిన పాఠశాల విద్యార్థి ప్రణీత్ ను జిల్లా విద్యాధికారి అభినందిస్తూ ప్రశంసా పత్రం తో పాటు అవార్డును అందజేశారని తెలిపారు. జిల్లా స్థాయిలో అవార్డు సాధించడం పట్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ సంతోషం వ్యక్తం చేశారు.

## భూమి కాగితాలు పోయినయి ఎవరికైనా దొరికినచో మాకు సమాచారం ఇవ్వగలరు.

మెజర్ న్యూస్ పుల్కల్; మండల కేంద్రమైన పుల్కల్ గ్రామ ఉప సర్పంచ్ మన్నె విట్టల్ కు సంబంధించిన భూమి ఒరిజినల్ వారి తల్లిదండ్రి దాన పత్రిక ఇచ్చినటువంటి డాక్యుమెంట్స్ ఎక్కడో పడిపోయినాయి మండల పరిధిలోని గ్రామాల్లో ఎవరికైనా దొరికినచో మాకు ఇవ్వగలరని సమాచారం తెలుపగలరు అని వేడుకుంటున్నారు తెలిసినవారు 9492306940 ఈ నంబరుకు సమాచారం ఇవ్వగలరు

## పుల్లూరు బండ జాతరకు పోటెత్తిన భక్తజనం



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో సుమారు వంద ఎకరాల బండపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం మాఘ అమావాస్య రోజున ప్రారంభమయ్యాయి. జాతరకు తొలిరోజున భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తి పవిత్ర గుండంలో స్నానాలను ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా స్వామి వారికి ఉదయం సుప్రభాతం, అభిషేకం తదితర సేవలను ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ కనకయ్య గౌడ్, వంశపారంపర్య అర్చకులు పోడిచేటి రామకృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ, బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ దూది శ్రీకాంత్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు సకల సౌకర్యాలు కల్పించారు. సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉన్నందున, ఉత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుంది. అదేవిధంగా ఏకశిల బండపై వెలసిన త్రికోటేశ్వర ఆలయంలో ఆలయ పూజారి కర్నాల బాలకృష్ణ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి అన్న దానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు గరిపల్లి రాములు, ఉత్సవ కమిటీ డైరెక్టర్లు ఒగ్గు యాదగిరి,గొడుగు రవి, దేవి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గరిపల్లి వెంకటి, అంజిరెడ్డి, గ్రామ నాయకులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి గల్లంతు



మిరుదొడ్డి / సిద్దిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి గల్లంతు అయిన సంఘటన మిరుదొడ్డి మండల కేంద్రంలో శుక్రవారం రోజున నెలకొంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మద్దెల శంకరయ్య కుమారుడు మద్దెల స్వామి వయస్సు 41 మాఘం అమావాస్య సందర్భంగా కుటుంబ సమేతంగా అల్వాల్ జాతరకు దైవదర్శనానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడిపోయినట్లు తెలిపారు. మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేసిన కారణంగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం తో పడిపోయిన వ్యక్తి కోసం గజ ఈతగాళ్లు సైతం ప్రయత్నం చేసిన పడిపోయిన వ్యక్తి దొరకలేదని తెలిపారు. బాది తునికి ఇద్దరు కుమారులు, బార్య ఉన్నట్లు తెలిపారు.బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నిన్ను చేరాలని' సాంగ్ ప్రోమో ఆవిష్కరణ




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట కు చెందిన రాక్ ట్యూన్స్ ఆధ్వర్యంలోనిన్ను చేరాలని ప్రోమో సాంగ్ ను శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకులు, టిహెచ్ అర్ వ్యవస్థాపక అధ్యక్షుడు జువ్వన్న కనకరాజు, టియుడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి రంగదాంపల్లి శ్రీనివాస్ లు ఆవిష్కరించారు. సిద్దిపేటలోని రామునిపట్ల గ్రామానికి చెందిన రాకేష్ వెంకటాపురం నిర్మాణ సారథ్యంలో రూపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. లోకల్ యువకులు వారిలోని అద్భుతమైన టాలెంట్ తో రూపొందించిన సాంగ్ మంచి ఆదరణ పొందాలని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు నాయిని సంజీవ రెడ్డి, నిర్మాత వెంకటాపురం రాకేష్,దర్శకత్వం స్క్రీన్ ప్లే ప్రశాంత్ , నటులు అరవింద్ - రీను, కాన్సెప్ట్ మరియు సాహిత్యం బొడ్డు గణేష్ , సంగీతం కృష్ణుడు, గాయకుడు రామ్ అద్నాన్, ఎడిటింగ్: ప్రవీణ్ బుజ్జి, సాంకేతిక విభాగం మద్దతు వెంకట్, అభి, పోస్టర్లు అనిల్ ఆరుులు పాల్గొన్నారు.

## సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ పై నెగ్గిన అవిశ్వాసం

- హాజరైన ఆర్డిఓ శ్రీ సిహెచ్ రవీందర్ రెడ్డి గారు
- పాల్గొన్న 22 మంది కౌన్సిల్ సభ్యులు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివాపేట పురపాలక సంఘం కార్యాలయంలో ఈరోజు శుక్రవారం నాడు గౌరవ శ్రీమతి పిల్లోడి జయమ్మ చైర్ పర్సన్ పై ఉదయం 11 గంటలకు ఉంచిన అవిశ్వాస తీర్మానము సమావేశమును శ్రీయుత జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గారి ఆదేశముల ప్రకారం నిర్వహించబడినది. ఈ సమావేశమునకు శ్రీ సిహెచ్ రవీందర్ రెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగారెడ్డి గారిని గౌరవ జిల్లా కలెక్టర్ గారు ప్రీసైడింగ్ అధికారిగా నియమించినారు. సదాశివపేట పురపాలక సంఘం నందు మొత్తం 26 మంది గౌరవ కౌన్సిల్ సభ్యులు కలరు ఈ సమావేశం నిర్వహించుటకు అవసరమగు కొరం మొత్తం సభ్యుల్లో 2/3 అనగా 18 మంది సభ్యులు కావలసి ఉండగా సమావేశమునకు మొత్తం 22 మంది సభ్యులు హాజరు అయినారు.ఈ హాజరైన 22 మంది సభ్యుల్లో కాంగ్రెస్ నుండి ముగ్గురు కౌన్సిలర్లు,బిజెపి నుండి ఒకరు, ఎంఐఎం నుండి ఇద్దరు, ఒక్కరు ఇండిపెండెంట్ కౌన్సిలర్ మిగతావారు టిఆర్ఎస్ కౌన్సిలర్లు కలరు.హాజరైన గౌరవ సభ్యులకు సమావేశం యొక్క ముఖ్యఉద్దేశమును గౌరవ రికార్డింగ్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి గారిచే తెలియజేయబడినది. గౌరవ శ్రీమతి పిల్లోడి జయమ్మ చైర్ పర్సన్ గారి పై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానంపై సమ్మతి తెలుపుతూ ఓటింగును చేతులెత్తుట ద్వారా తెలుపమని కోరినారు. తదనుగుణముగా అవిశ్వాస తీర్మానమును బలపరుస్తూ మొత్తం 22 మంది గౌరవ సభ్యులు చేతులెత్తి సమ్మతి తెలిపినారు. మొత్తం హాజరైన గౌరవ సభ్యులు 22 మంది అవిశ్వాస తీర్మానంలో బలపరుస్తూ ఓటు చేసినారు అందువలన అవిశ్వాస తీర్మానమును నెగ్గుటకు కావలసిన మొత్తం సభ్యులలో 2/3 అవసరమగు మెజారిటీ (18) మంది సభ్యులు కావలసి ఉండగా 22 మంది సభ్యులు ఓటింగ్ బలపరిచినందున శ్రీమతి పిల్లోడు జయమ్మ చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానము నెగ్గినదని గౌరవ ప్రీసైడింగ్ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ సి హెచ్ రవీందర్ రెడ్డి గారు ప్రకటించినారు.

## పాఠశాలల్లో అఘాయిత్యాలు... అధికారులు ఏం చేస్తున్నట్లు..?

తూప్రాన్ జ్యోతి న్యూస్. తూప్రాన్ కేంద్రంగా కొనసాగుతున్న ఒక ప్రైవేటు పాఠశాలలో ఐదేళ్ల చిన్నారి పాపపై జరిగిన అఘాయిత్యం సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనంపై జ్యోతి దినపత్రిక లో వచ్చిన వార్తా కథనం గురువారం తీవ్ర సంచలనం కలిగించింది.ప్రజలను, విద్యార్థి సంఘాలను కదిలించింది.ఈ సంఘటన జరిగి దాదాపు 2నెలలు అవుతున్నా ,మానవ మృగంగా మారిన టీచరు పై కేసై రిమాండులో ఉన్నా అధికారులకు తెలియకపోవడం, సదరు స్కులుపై ఎలాంటి చర్యలు లేకపోవడం శోచనీయం. మండల విద్యాధికారిని ఈ వార్తలపై వివరణ అడిగితే ఈ విషయం తనకు ఇంతవరకు తెలియదని, పత్రికల్లో వార్త వస్తేనే తెలిసిందని చెప్పడం విడ్డూరంగా ఉంది.పైగా వార్త కథనంపైన తక్షణమే స్పందించాల్సిన అధికారి పాఠశాలను విసిట్ కూడా చేయలేకపోవడం అనేక అనుమానాలకు, బాధ్యతా రాహిత్యాన్ని, నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. అసలు ప్రైవేటు విద్యాసంస్థలను తరచూ పర్యవేక్షించే విద్యాశాఖ అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్లు, విద్యాసంస్థల్లో ఏం జరుగుతుందో,ఎలా పనిచేస్తున్నాయో పట్టించుకోవలసిన భాధ్యత ఉండదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా విద్యాధికారి కూడా ఈ సంఘటనపై స్పందించలేదు. తూప్రాన్ కేంద్రంగా కొనసాగుతున్న పాఠశాలల్లో పలు సంఘటనలు జరిగిపోతున్నాయి. ఇటీవల మరో ప్రైవేటు పాఠశాలలో ఒక టీచరు బాలికతో జరిపిన ప్రేమాయణం,దిగిన ఫోటోలు భయటపడగా అందుకు నలుగురు విద్యార్థులను స్కూల్లోకి పిలిచి చితక బాదారు.ఈ విషయం తెలిసిన పేరెంట్స్ స్కూలుకు వెళ్లి పెద్ద గొడవనే చేశారని తెలిసింది. మరో స్కూల్లో ఫీజు కట్టనందుకు విద్యార్థిని విపరీతంగా కొట్టినట్లు సమాచారం. ఈ రకంగా పాఠశాలల్లో సంఘటనలు జరుగుతున్నా బయటకు పొక్కకుండా యాజమాన్యాలు జాగ్రత్తలు పడుతున్నాయి.స్థానిక విద్యాశాఖ అధికారులు పాటించుకోకపోవడం వల్లనే యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. అక్షర ప్లానెట్ స్కూల్లో జరిగిన సంఘటన పై ఉన్నతాధికారులు ఇప్పటికైనా ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

## బీజేపీ తలపెట్టిన గావ్ చలో ఘర్ ఛలో అభియాన్

## కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: గావ్ చలో ఘర్ చలో అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం, పాతకేరి యందు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు గారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు మన రాష్టానికి అందిస్తున్న పథకాలను వివరించారు. అదేవిధంగా అన్ని రాష్టాలలో కేవలం 29 రూపాయలకే సన్న బియ్యాన్ని అందిస్తున్నారని, కరోనా కాలం నుండి ఇప్పటి వరకు ఉచిత రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నారని, నిరుపేదలకు మరుగుదొడ్లు నిర్మించారని, రైతులకు పంటసాయం అందించారని, 500 సంవత్సరాల హిందువుల కళ భవ్య మందిర నిర్మాణం శ్రీరామ మూర్తి విగ్రహ ప్రతిష్ట చేపట్టారని, మన దేశ రక్షణను పటిష్టం చేశారని ఇలాంటివి చెప్పుకుంటే మన దేశానికి ఎన్నో రకాల సేవలను అదించారని, అటువంటి గొప్ప వ్యక్తి మనకు ప్రధాని కావడం మనందరి అదృష్టం అని వార్డు ప్రజలందరికి వివరించారు. ఇటు వంటి విశ్వ గురువుతో సమానమైన మోదీ గారిని మరోసారి ప్రధాన మంత్రిగా గెలిపించాల్సిన అవసరం ఎంతయున మనందరి మీద ఉందని సంగారెడ్డి ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి మన దేశ భక్తిని చాటవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఇట్టికార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓడెల మణికరావు, పట్టణ అధ్యక్షులు శ్రీవివాస్, నర్సింహా గౌడ్, బీజేపీ నాయకులు ఇటిక్యాల రాజు, రామన్న, సాయి కిరణ్, పరశురామ్, అంజన్న, నల్ల మనోహర్, చాపల మహేష్, విట్టల్, శేఖర్ మరియు పీఎంర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలికి భారతరత్న

**– సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటరమణ**

**– పీ.వి. నర్సింహారావుకి భారతరత్న అవార్డు రావడంతో కళాశాలలో సంబరాలు**



గజ్వేల్, మేజర్ న్యూస్: బహుముఖ ప్రజ్ఞాశాలి, మాజీ ప్రధాని, స్వర్గీయ పి.వి.నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆదేశాల మేరకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆనందోత్సహాలతో సంబరాలు జరుపుకొని స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను తన ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ ద్వారా ప్రపంచంలోనే ఆర్థికంగా బలమైన దేశంగా భారతదేశాన్ని రూపొందించడంలో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు ఎనలేని కృషి చేశారని, ఆయన వేసిన ఆర్థిక సంస్కరణల పునాదుల ఫలంగానే నేడు భారతదేశం ప్రపంచంలోనే ఆర్థికంగా నాలుగవ బలవంతమైన దేశంగా రూపుదిద్దుకుందన్నారు. గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు తెలంగాణ రాష్ట్రానికి చెందినఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేయడమే కాకుండా, దేశాభివృద్ధి కోసం ప్రధానమంత్రి హోదాలో ఆర్థిక సంస్కరణలతో భారతదేశ పురోగతికి పునాదులు వేశారన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావుకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న దక్కడం మన తెలుగు ప్రజలకు గర్వకారణమన్నారు. దూరదృష్టి గల నాయకుడిగా భారతదేశ విదేశాంగ విధానంలో, విద్యారంగంలో ప్రత్యక్షంగా వారు తీసుకున్న నిర్ణయాలు దేశానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయన్నారు. కళాశాల సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తన తండ్రి పీవీ నరసింహారావు ఆశయాలను పుణికిపుచ్చుకుని సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాలలో విద్యనభ్యసించిడం విద్యార్థులకు గొప్ప వరమని అన్నారు. పీ.వి. జీవితం విద్యార్థులందరికీ ఆదర్శనీయమని ఆయన అడుగుజాడల్లో నడిచి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ శేష ఫణీంద్ర, డాక్టర్ రంగు నిర్మల, డాక్టర్ స్వాతి, చెరుకు నరేష్ రెడ్డి, సౌమ్య, సౌందర్య, పూజిత, ఈశ్వర్, భారతి, బీ.అరుణ, రాజేశ్వరీ, లుబ్నా, కృష్ణ, మజీద్, కే.అరుణ, ప్రవీణ్, కరుణాకర్, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.. తెలుగు బిడ్డ అయిన పీవీ నరసింహారావును కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం గుర్తించలేకపోయిందని.. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడిన వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన పేర్కొన్నారు... అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేక పోయిందని.. తెలంగాణ ప్రాంతానికి చెందిన దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు అత్యున్నత భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.. భారతీయ జనతా పార్టీ లోని కేంద్ర ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం ఇచ్చి అరుదైన గౌరవం లభించేలా చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ బొగడాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికివెల్లి కుడ్లేరు వాగులో పడి గల్లంతయిన యువకుడు.మృతి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: మిర్ దొడ్డి మండల పరిధిలోని అల్వాల మిర్ దొడ్డి గ్రామాల మధ్య ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య నాడు మిర్ దొడ్డి అల్వాల్ గ్రామల మధ్యలో జరిగే జాతరలో దైవ దర్శనకోసం కుడ్లెరు వాగులోకి కుటుంబ సభ్యులతో స్నానం చేయుటకు వెల్లి మిర్ దొడ్డి గ్రామానికీ చెందిన మద్దెల స్వామి 42 ప్రవహిస్తున్న వాగులోపడి గల్లంతయిన సంఘటన శుక్రవారం జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య నాడు అల్వాలపరిధిలోని జాతరలో జరిగిన సంఘటన వివరాలు. ఇటివలే కుడవెళ్ళి వాగులోకి నీరు రాకపోవడంతో బి అర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా రాస్తారోకోనిర్వహించారు. రైతుల పంట పోలాలు ఎండి పోతున్నాయని. కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల వివక్షత చూపుతుందని విమర్శించడం తో మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేశారు. ఈ క్రమములో జరుగుతున్న జాతర సమయంలో ప్రవహిస్తున్న కుడ్లేరు వాగులో పడి గల్లంతయిన సంఘటన శుక్రవారం మిర్ దొడ్డి మండల పరిధిలోని మిర్ దొడ్డి అల్వాలమధ్యప్రవహిస్తున్న వాగులో పడి గల్లంతయిమృతి చెందినమద్దెల స్వామికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదు. వాగులోకి మల్లన్న సాగర్ నీటిని తగ్గించాలని అధికారులను కోరగా నీటిని తగ్గించారు. ఉన్న ఒక్క కోడుకు వాగులో పడి గల్లంతయి మృతి చెందడంతో మృతుని తల్లి తండ్రి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.మిర్ దొడ్డి పోలీసుల అధ్వర్యంలో గజ ఈ తగాల్లతో గాలింపు చర్యలు చేపట్టారు.

## బైక్ ర్యాలీనీ విజయవంతం చేయాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈనెల 19 న శ్రీఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా సిద్దిపేట పట్టణం వెంకటేశ్వర ఆలయం వద్ద శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ పునః ప్రతిష్ట , బైక్ ర్యాలీ కార్యక్రమాలకు సంబంధించిన వాల్పోస్టర్, కరపత్రాలను హిందూ వాహిని ప్రాంత సదస్యులు సమాచార సేకరణ ప్రముఖ్ రుద్రోజు శ్రీనివాస్ చేతుల మీదుగా హిందూ వాహిని సిద్దిపేట జిల్లా ఆద్వర్యంలో శుక్రవారం రోజున విడుదల చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, ఈ నెల19న జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో హిందూ వాహిని రాష్ట్ర సహసంయోజక్ శివాజీ గణేష్, హిందూ వాహిని సిద్దిపేట జిల్లా సంయోజక్ బస్వరాజు సత్యం, సహసంయోజక్ బండి కిరణ్ కుమార్, జిల్లా విధి ప్రముఖ్ ప్రదీప్ కుమార్ , సహావిధి ప్రముఖ్ మధు సుధన్ రెడ్డి, జిల్లా సంపర్క ప్రముఖ్ డి.రాజు, పరశురాములు మరియు సిద్దిపేట పట్టణ సంయోజక్ లక్ష్మణ్ ,సహసంయోజక్ అజయ్ మెర్గు, పట్టణ సంపర్క ప్రముఖ్ రాజు ,సిద్దిపేట అర్బన్ మండల సంయోజక్ మాధవరెడ్డి, సహసంయోజక్ వీరేశం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపల్ కు గత ప్రభుత్వంలో టీ యు ఎఫ్ ఐ డి సి కింద పది కోట్ల రూపాయలు మంజూరు జరిగినవి. ఇట్టి రూపాయలు ప్రస్తుత ప్రభుత్వంలో ఈ నిధుల గురించి ఇంకా టెండర్ ప్రక్రియ మొదలు పెట్టడం లేదని శుక్రవారం దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ని కలిసి వినతి పత్రం అందజేశారు దుబ్బాక మున్సిపల్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పని టెండర్ ప్రక్రియను త్వరగా చేయాలని కలెక్టర్ గారిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, సిద్దిపేట జిల్లా బి ఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లారెడ్డి, గోనపల్లి సంజీవరెడ్డి, బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు ఆశ యాదగిరి, కో ఆప్షన్ నెంబర్ ఆశ సామి, బట్టు ఎల్లం, పులిగారి ఎల్లం,మూర్తి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో జిల్లా స్థాయి సైన్స్ పోటీలు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో జిల్లా స్థాయి సైన్స్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. మండల స్థాయిలో నాలుగు విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన్నారు. డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 12 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# పతేఖాన్ దర్గాను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు బీరయ్య యాదవ్



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్.. సంగారెడ్డి పట్టణంలో శుక్రవారం నమాజ్ ప్రార్థనల సందర్భంగా ప్రార్థన హజ్రత్ ఫతే ఖాన్ దర్గాలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయకుడు బీరయ్య యాదవ్ స్థానిక ముస్లిం మత పెద్దలతో కలిసి దర్గాకు దట్టి ఎక్కించి పూలమాలలు సమర్పించి ముస్లిం మత పెద్దలతో ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో దర్గా ఇమామ్ తో ముస్లిం పెద్ద పెద్దలు ఎత్తున పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం మత పెద్దలు మెదక్ లోక్ సభ అభ్యర్థి ని పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మెదక్ లోక్సభ టికెట్ను ఆశిస్తున్న బీరయ్య యాదవ్ మాట్లాడుతూ అన్ని మతాలకు రాజ్యాంగం ప్రకారము అందరికీ సమాన హక్కులు ఉన్నాయని కుల,మత, ప్రాంత విభేదాలు లేకుండా అందరూ అన్నదమ్ములుల్లా జీవించ వలసిన అవసరం ఉందని అన్నారు మతమని అన్ని మతాల విశ్వాసాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని హిందూ ముస్లిం సిక్కు ఈసాయి అనే బేధం లేకుండా సోదర భావంతో మెలగాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ముఖ్యంగా మెదక్ పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రజలు తనకు అవకాశం ఇవ్వాలని దానికోసం కేసీఆర్ గారు అన్ని విషయాలు ఆలోచించి ఒక బీసీ నేతగా తెలంగాణ ఉద్యమకారునిగా నా సేవలకు పార్టీ గుర్తించి నాకు టికెట్ ఇచ్చి నాకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. తాను గెలిసి జిల్లా ప్రజలకు సేవచే సే భాగ్యము మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరూ తన కల్పించాలని లోక్సభలో మెదక్ ప్రజల వానిని వినిపిస్తానని అన్ని వర్గాల ప్రజల గొంతునై తెలంగాణ అభివృద్ధి కోసం ఆత్మ గౌరవం కోసం తెలంగాణ ఆత్మగౌరవం కోసం తాను పని చేస్తానని అన్నారు. తనను ఎంపీ గా ఎన్నుకుంటే అందరికి అందుబాటులో ఉంటానని తనకు ఒక అవకాశం పార్టీ అధినేత కేసీఆర్ గారు, మెదక్ జిల్లా ప్రజలు ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబూబాకర్,ఉస్మాన్ అలీ, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కృష్ణ మూర్తి కేసీఆర్ యువసేన అధ్యక్షులు అంజాద్, తెరాస నాయకుడు అఖిల్ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ ప్రతాప రుద్ర సింగర జాతరకు విచ్చేసిన భక్తులకు చల్లని వాటర్ మజ్జిగ పంపిణీ చేసిన బైరినేని సుకుమార్ రావు




కోహెడ సూర్య మేజర్ న్యూస్ :మండలంలోని కూరెళ్ళ తంగనపల్లి గ్రామాల సరిహద్దుల్లో ఉన్న శ్రీ శ్రీ ప్రతాప రుద్ర సింగరాయ జాతరకు రోడ్డు మార్గాన కాలినడకతో విచ్చేసిన భక్తులందరికీ కోహెడ మీనాక్షి షాపింగ్ మాల్ ప్రొప్రైటర్ బైరినేని సుకుమార్ రావు వారి సొంత ఖర్చులతో దాదాపు 15 వేల వాటర్ ప్యాకెట్స్,ఐదువేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.దాహం తీర్చినందుకు భక్తులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజ్, శేఖర్, బడే సుమన్, నవీన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# జిన్నారం సిఐ సుధీర్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ కుమార్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరబోయిన నరేష్.జిన్నారం మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యనగండ్ల నరేందర్.ఈ కార్యక్రమంలో తోరి యాదగిరి, మల్లేష్ యాదవ్, రోయపల్లి రవి, నాయకులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ ఇరువురికి గాయాలు

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రెండు బైకులు ఢీకొన్న సంఘటన శుక్రవారం రేగోడు మండలం ఆర్ ఇటిక్యాల గ్రామ శివారులో జరిగింది. స్థానికులు ,108 పైలెట్ మహేష్, ఈఎంటి కుమార్ లు వెల్లడించిన వివరాల ప్రకారం చేవెళ్ల గ్రామానికి చెందిన మల్లేశం ఆర్. ఇటిక్యాల గ్రామానికి చెందిన దిగంబర్ రావులకు తీవ్ర గాయాలు అయినవి ఈ ఘటనలో గాయపడ్డా ఇరువురిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని వీళ్ళ పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపినట్లు 108 సిబ్బంది తెలిపారు.





# కనులు మిరిమిట్లు గొలిపిన ఆటో షో

## - సాంకేతిక-సాంస్కృతికోత్సవాలతో సందడిగా మారిన గీతం



పటాన్‌చెరు మేజర్ న్యూస్ ; గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రమాణ-2024 శుక్రవారం కనులు మిరిమిట్లు గొలిపిన ఆటో షోతో శ్రీకారం చుట్టుకుంది. ఆటోమొబైల్ పరిశ్రమలో తాజా పురోగతులను తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న విభిన్న నేపథ్యాల విద్యార్థులను ఆకర్షించింది. ఆడీ ఆర్ 8, బీఎండబ్ల్యూ, స్కోడా వంటి అత్యాధునిక, ఖరీదైన కార్లు, సీబీజెడ్, కవాసాకి వంటి బైకులు ప్రాంగణంలో సందడి చేశాయి. ప్రమాణ ఉత్సవాలలో భాగంగా రోజంతా వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. ఎంటర్ప్రెన్యూర్ వర్క్ షాప్, నృత్య శిక్షణ కార్యశాల, ఆర్కిటెక్చర్ మోడళ్ల ప్రదర్శన, రా అండ్ రియల్ పేరిట డ్యాన్స్ పోటీలు, రోబో సాకర్, ఫోటోగ్రఫీ పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇవన్నీ ఆయా విద్యార్థుల నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రదర్శించడానికి వేదికగా తోడ్పడ్డాయి. దీనికితోడు వాయిద్య హోరు- కుర్రకారు హుషారు ప్రాంగణాన్ని సందడిగా మార్చింది. బృంద నృత్యాలు, పాటలు, కీబోర్డు, వివిధ రకాల వాద్యపరికరాలతో సాంస్కృతి కార్యక్రమాలు హోరెత్తాయి. ర్యాంప్ వాక్లో పాల్గొన్న వారి హొలీయలు, హావభావాలు, వేషధారణ, ఆత్మవిశ్వాసం వంటివి అహూతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమలో నిబిడీకృతంగా ఉన్న నైపుణ్యాలు, ప్రతిభను ప్రదర్శించి, వేదిక పైన తమ అభినయాన్ని ఎటువంటి జంకు-గొంకు లేకుండా ప్రేక్షకుల ముందు ధైర్యంగా ప్రదర్శించి అలరించారు. ఈ ప్రదర్శనలు తోటి విద్యార్థుల కరతాళ ధ్వనులు, ప్రోత్సాహక నినాదాలతో మార్మోగాయి. కళాకారుల ప్రదర్శనలో భాగంగా, రామ్ మిరియాల, సాహితీ చాగంటి తమ తాజా సినీ పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. జంట నగరాల చుట్టుపక్కలున్న పలు కళాశాలల నుంచి వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు రెండవ రోజు ప్రమాణ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు అంశాలలో పోటీపడి తమ సామర్థ్యాన్ని పరీక్షించుకున్నారు. ప్రమాణ పేరిట నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల ఉత్సవాలు శనివారం సాయంత్రం భారత్ లోనే పేరొందిన ప్రముఖ డీజే ప్రాజెక్ట్ 91, స్కాట్లాండ్ నుంచి వస్తున్న ప్రపంచ ప్రసిద్ధ నినా సుర్దా నిర్వహించనున్న సంగీత హోరు (ఎలక్ట్రానిక్ డాన్స్ మ్యూజిక్ నైట్ / డీజే)తో ముగియనున్నాయి.



